అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 06 జనవరి 2023 పేజీలు : 04

# మాటకు కట్టుబడి పింఛన్లను పెంపు : మంత్రి ఉషాశ్రీ చరణ్



నూతన పెన్షన్లను పంపిణీ చేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**శెట్టూరు, జనవరి 5 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్లను పెంచుతూ ఉన్నారని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. శెట్టూరు మండలంలో నిర్వహించిన నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి దశల వారికి ఆ పింఛన్‌సొమ్మును పెంచుతూ పోయి నేడు 250 పెంచి మొత్తం 2750 రూపాయలు లబ్దిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా నూతన 219 మంది కొత్త పింఛన్‌దారులకు ఈ నగదు మంత్రి పంపిణీ చేశారు. ఇది ప్రజల ప్రభుత్వమని ఇందులో పెత్తందారులకు అవకాశం లేకుండా నేరుగా ప్రజల వద్దకే పాలన అనే విధంగా అధికార పార్టీ పనిచేస్తోందని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి కె.మంజునాథ్; ఎంపిపి లక్ష్మిదేవి, సోమనాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి చెవులకు కిష్టప్ప, సర్పంచులు, తీన్మార్ తిమ్మరాజు, గంగప్ప, లక్ష్మినాగరాజు, సింగరే వన్నారు స్వామి, సత్యనారాయణ, విరుపాక్షగౌడ్, మాజీ సర్పంచు బొమ్మజి రమేష్, ఎంపిటిసిలు, ప్రకాష్, గీతా మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ గొర్ల గంగాధర్, మాజీ ఎంపిపి రాంభీమప్ప, నాయకులు హనుమంతరాయుడు, పోస్టు రామకృష్ణ, శ్యామ్ సుందర్‌చౌదరి, బాబురావు గౌరయ్య, శ్రీనివాసులు, ఎంపిడిఓ గంగావతి, మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు పెన్షన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు కేటాయించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించండి

-జాతీయ రహదారులకు భూమి అప్పగిస్తాం
-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, పాల్గొన్న సంబంధిత అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 05, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, కావున శ్రీసత్యసాయి జిల్లాకు కేటాయించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. గురువారం పుట్టపర్తిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు కేటాయించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను ఎంత వరకు చేరుకున్నారు? ఇంకా ఎంత లక్ష్యం చేరుకోవాల్సి ఉంది? అనే వాటిపై నిత్యం పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, స్థిరమైన లక్ష్యాల వివరాలను ఎలాంటి గ్యాప్ లేకుండా పూర్తి స్థాయిలో సేకరించాలన్నారు. వచ్చే శనివారం నాటికి ఆయా శాఖల పరిధిలో పూర్తి వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. లక్ష్యాలలో ఎప్పటికప్పుడు పురోగతి సాధించేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. 8 రకాల ఇండికేటర్స్‌పై దృష్టి పెట్టడం రిగిందని, ఆయా శాఖల పరిధిలో నాణ్యతపరమైన డేటాను సేకరించడంపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా డేటా సేకరణలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఐసిడిఎస్, డిఎంహెచ్ఓ, విద్యాశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, తదిదతర అన్ని శాఖల పరిధిలో నిర్ణయించిన లక్ష్యాలను పూర్తిగా చేరుకునేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ విజయ్‌కుమార్, డిఇఓ మీనాక్షి, పంచాయతీరాజ్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, డ్వామా పిడి రామాంజినేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, అగ్రికల్చర్ డిఎఓ సుబ్బారావు, హార్టికల్చర్ డిహెచ్ఓ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల కొరకు భూ సేకరణ సంబంధించి జిఆల్లలో 746.24 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉండగా, ఇందులో 21.24 హెక్టార్ల ప్రభుత్వ భూమి, ప్రైవేటు 725 హెక్టార్ల భూమిని అప్పగించడం జరుగుతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారుల పనులకు సంబంధించి భూసేకరణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణ, రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్న నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక కలెక్టరేట్‌లోని విసి హాఉల నుండి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, డిఆర్ఓ కొండయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి 75 హెక్టార్ల భూమి సేకరణ సంక్రాంతిలోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 3ఎ, 3డి, 3జి అవార్డు పెండింగ్ లేకుండా ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామన్నారు. శ్రీసత్యసాయిజిల్లా కేంద్రం పుట్టపర్తి చేరుకునేందుకు అన్ని వైపుల నుండి రవాణ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రబుత్వాలు సిద్ధమయ్యాయన్నారు. జిల్లా కేంద్రం మీదుగానే నాలుగులైన్ల రహదారికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఎన్‌హెచ్ఎఐ శాఖ వారి ప్రాజెక్టులకు 590 హెక్టార్లు, ఎంఓఆర్‌టిహెచ్ ఆర్‌అండ్‌బి శాఖ వారి ప్రాజెక్టులకు 800 హెక్టార్ల భూమి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిపై అనంత వెంకటరెడ్డి ముద్ర ప్రత్యేకమైనది

- సాగునీటి సాధనకు చేసిన కృషి మరువలేనిది
- ఘనంగా అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి వేడుకలు







అనంత వెంకటరెడ్డికి నివాళులు అర్పిస్తున్న తనయుడు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కుటుంబీకులు, మహిళా నేతలు, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా సమగ్రాభివృద్ధిలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి చెరగనిముద్ర వేశారని పలువురు నేతలు కొనియాడారు. దివంగత నాయకుడు అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి, రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద పలువురు ప్రజా ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, అనంత వెంకటరెడ్డి తనయుడు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు, తాడిపత్రి ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, పెద్దారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, నగర మేయర్ వసీం, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పలువురు నేతలు నివాళులు అర్పించారు. అదే విధంగా రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి కుటుంబీకులతోపాటు అనంతపురం నగరంతోపాటు పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన అనంత వెంకటరెడ్డి శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు తరలివచ్చి నివాళులు అర్పించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తనయుడు కావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధికి తన తండ్రి చేసిన సేవలను గుర్తించి దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా నామకరణం చేశారని, అయితే మహానేత వైఎస్ఆర్ మరణానంతరం అనంతరం అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతలు కుట్రతో హంద్రీనీవా పథకానికి తమ తండ్రి పేరును తొలగించారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే తిరగి ఆ పథకానికి అనంత వెంకటరామిరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా మార్పు చేస్తూ జీవో జారీ చేశారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితానికి మార్గ దర్శకులు తన తండ్రి అనంత వెంకటరెడ్డి చూపిన మార్గమే కారణమని పేర్కొన్నారు.ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. రాయలసీమలో ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీగా మూడు పదవులు నిర్వహించిన ఏకైక నాయకుడు దివంగత నేత అనంత వెంకరెడ్డి మాత్రమే అన్నారు. ముఖ్యంగా జిల్లాలోకరువు నివారణ కోసం డిపిఎపి, డిడిపి పథకాలను తీసుకొచ్చిన ఘనత దివంగత నేత వెంకటరెడ్డి కృషి ఫలితమేనని పేర్కొన్నారు. ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి రాజకీయ జీవితంలో కొనసాగుతున్న సమయంలో జిల్లాలో ఫ్యాక్షన్ తీవ్రత అధికంగా ఉండేదన్నారు. అయినప్పటికీ ఫ్యాక్షన్ రాజకీయాలు చేయకుండా నేరచరిత్రను ప్రోత్సహించకుండా దివంగత నేత అనంత వెంకటరెడ్డి శాంతి



నివాళులు అర్పిస్తున్న నాయకులు

స్థాపన దిశగా రాజకీయాలు చేశారన్నారు. మహానీయుని స్ఫూర్తితో నేటి రాజకీయ నేతలు పనిచేయాలని సూచించారు. నూతన రాజకీయ నేతలకు అనంత వెంకటరెడ్డి మార్గదర్శకులన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. జిల్లాకు సాగునీటిని తెచ్చిన

మిగతా 2లో...

# జగనన్న రాకతో ప్రభుత్వమే ఇళ్ల వద్దకు వచ్చింది

- గతంలో పథకాలు కావాలంటే నాయకుల చుట్టూ తిరిగే వారు - ఇప్పుడు వాలంటీర్లు ఇళ్ల వద్దకు వచ్చి పథకాలు అందిస్తున్నారు
- జీవిత కాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి - రాప్తాడు మండలం గాండ్లపర్తి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం







గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వమే ప్రజల ఇళ్ల వద్దకు వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తెలిపారు. గురువారం రాప్తాడు మండలం గాండ్లపర్తి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగారు. నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్దినిక ఉటుంబాల వారీగా తెలియజేస్తూ లబ్దిపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే టిడిపి నాయకుల చుట్టూ తిరగాల్సి ఉండేది. జన్మభూమి కమిటీల సభ్యులు చెబితే పథకాలు అందేవి. అర్హత లేకపోయినా పచ్చకండువా కప్పుకుంటే చాలు పథకాలు అందేవన్నారు. కాని ఇప్పుడు 1వ తేది వచ్చిందంటే చాలు ఉదయాన్నే పింఛన్, పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడి, అమ్మఒడి, నేతన్న నేస్తం, చేయూత ఇలా ప్రతి ఒక్క పథకానికి సంబంధించిన లబ్దిని నేరుగా ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఒక్క రూపాయి అవినీతికి తావు లేకుండా పథకాలు అందిస్తున్నారు. జీవిత కాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.

**గీతక్కా మీ కుటుంబానికి 5 లక్షల 79వేలు లబ్ధి :**

గ్రామానికి చెందిన గీత అనే మహిళ కుటుంబానికి గత మూడేళ్లలో 5 లక్షల 79వేల 899 రూపాయలు లబ్ది జరిగింది. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ఆమెకు వివరించారు.

**పలువురికి 2 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే**

ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత ఆర్థిక ఇబ్బందులు పడుతున్న గ్రామంలోని పలువురికి ఎమ్మెల్యే ఆర్థిక సాయంగా 2 లక్షలు అందజేశారు.

**జగనన్న ఇళ్ల నిర్మాణాల పరిశీలన :**

గండ్లపర్తిలోని జగనన్న కాలనీని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పర్యటించారు. అక్కడ జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. నాణ్యతగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## బిల్డింగ్‌పై నుంచి దూకి జెఎన్‌టియు విద్యార్థి ఆత్మహత్య





నందారెడ్డి ఫైల్‌ఫోటో

**ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విద్యార్థి నందారెడ్డి,**

**అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త**

జెఎన్‌టియులో ఇసిఇ చదువుతున్న విద్యార్థి నందారెడ్డి కళాశాల హాస్టల్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కళాశాల సిబ్బంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు జెఎన్‌టియు కళాశాలలో ఇసిఇ చదువుతున్న నందారెడ్డి జెఎన్‌టియు ప్రాంగణంలోని కళాశాల హాస్టల్‌లో ఉంటున్నాడు. బుధవారం రాత్రి స్నేహితులతో గడిపిన నందారెడ్డి గురువారం తెల్లవారు జామున తోటి విద్యార్థికి బై అని మెసేజ్ పంపించి తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొద్ది సేపటి తర్వాత గుర్తించిన విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది కళాశాల సిబ్బందితోపాటు పోలీసులకు సమాచారం అందించారు. కళాశాలకు చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తండ్రి రమణారెడ్డి తమ కుమారుడు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో తమకు తెలియదని మీరే విచారణ చేయించి వాస్తవాలు వెల్లడించాలని ఫిర్యాదు చేసినట్లు సిఐ రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా విద్యలో మంచి మెరిట్ విద్యార్థి అయిన నందారెడ్డి మరణం బాధాకరమని ప్రిన్సిపాల్ సుజాత పేర్కొన్నారు. విద్యార్థి మృతితో జెఎన్‌టియులో విషాధ ఛాయలు నెలకొన్నాయి.

# అనంతపురం కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

- అనంతపురం అర్బన్ టిడిపి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అరెస్టు
- వందలాది మంది కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ముట్టడితో విడుదల
- నేనేమీ మా నాన్న విగ్రహం అడగలేదే.. - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి



నిరసన తెలియజేస్తున్న ప్రభాకర్ చౌదరిని అరెస్టు చేస్తున్న దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న ప్రభాకర్ చౌదరి

**అంతపురం అర్బన్, జనవరి 5 ప్రభాతవార్త**

నేనేమీ మా నాన్న విగ్రహం అడగలేదని.. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం తిరిగి ప్రతిష్ఠించమని అడుగుతున్నామని అనంతపురంమాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ఎదుట ప్రజాస్వామ్య వాదులకు మద్దతు తెలపడానికి వచ్చిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరిని పోలీసులు అరెస్టుచేసి వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. పెద్ద ఎత్తున తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని స్టేషన్‌ను ముట్టడించడం, స్టేషన్ ఎదుట నిరసనలు తెలపడంతో పోలీసులు వెంటనే విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని నేను ఒక్కటే అడుగుతున్నా.. అధికారం ఉంది కదా అని పోలీసులపై ఒత్తిడి తెచ్చి అరెస్టు చేసి, లాంఠీ చార్జీ చేస్తారా.. ప్రజాస్వామ్య రాజ్యంలో ఉన్నావా, నియంతృత్వ రాజ్యంలో ఉన్నామా అని పేర్కొన్నారు. విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం పునర్ ప్రతిష్టించడానికి జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఒప్పుకుంటే మీరేమో నిరంకుశంగా వ్యవహరిస్తారా.. హిట్లర్ ముస్సోలిని లాంటి నియంతలే కాలగర్భంలోకలిసి పోయారన్నారు. రాష్ట్రంలో అరాచకం తాండవిస్తోందని, ప్రతిపక్షాలను అణగదొక్కాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం అనుకుంటే జగన్ పాదయాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు. వైకాపా నియంతృత్వ పాలన పట్ల తీవ్రస్థాయిలో మండి పడ్డారు. మీడియాతో మాట్లాడిన అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆఫీస్ వరకు నడుచుకుంటూ వెళ్లారు. రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బసి నాగరాజు, తెలుగు దేశం నాయకులు ఎమ్మెస్‌రాజు, వేలాది మంది టిడిపి కార్యకర్తలు, అభిమానులు, ప్రభాకర్‌చౌదరి వెంట పాల్గొన్నారు.




## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్ అన్న మంత్రి ఉషాశ్రీచరణ్


ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి

బ్రహ్మసముద్రం జనవరి 05 ప్రభాత వార్త, : బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి మన సీయం జగన్ అన్న అని స్త్రీశిశు సంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు. గడపగడపకు వైసీపి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎర్రగొండాపురం, మిమిదూరు గ్రామాలలో కార్యక్రమంలో మంత్రి ప్రతి గడపకు తిరిగి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్న తీరుగు అడిగి తెలుసుకొన్నారు అర్హులైన ప్రతిఒక్కరికి సవక్షేమఫలాలు అందించడంలో వాలెంటీరు, సచివాలయ సిబ్బంది గ్రామ కన్వినర్‌లు కార్యకర్తలు ముందుండి అందించాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రంను తనికీ చేసి గర్బవతులకు సామూహిక శ్రీమంతాలు చేశారు. ఈకార్యక్రమంలో కన్వినర్ బసవరాజు, ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, తదితరులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

## తిరుమల దేవరపల్లిలో పొలంబడి


పొలంబడి నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 5 ప్రభాతవార్త : మండలంలోని తిరుమల దేవరపల్లి గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతు శ్రీనివాసరెడ్డి మొక్కజొన్న పొలంలో మండల వ్యవసాయ అధికారి డి.శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి రైతులకు వివరించారు. విత్తనం వేసినప్పటికి నుండి పంట కోత సమయం వరకు 14 వారాల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈవారం ఆకు కత్తిరింపు ప్రయోగం గురించి అలాగే మానవాళిపై పురుగుల మందుల ప్రభావం గురించి సమగ్ర పోషక యాజమాన్యం గురించి, సమగ్ర సస్యరక్షణ గురించి రైతులకు వివరించారు. బ్యాలెట్‌బాక్స్ టెస్ట్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బృంద విన్యాసాలు కూడా ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఇఒ పుష్పలత, వివిఎ విజయ్‌కుమార్, రైతులు ఆనంద్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు

### -త్వరలో అధికారులకు ఫిర్యాదు చేస్తాం

హిందూపురం, జనవరి 5 ప్రభాతవార్త : మండలంలోని చౌలూరు గ్రామంలో కొందరు కల్లు తాగి అస్వస్థతకు గురైనట్లు తప్పుడు ప్రచారం చేస్తూ కావాలనే కొందరు తమను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని పలువురు గీతకార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం టిఎఫ్‌టి సభ్యులు అయిన శ్రీనివాసులు, నరసింహమూర్తి, నారాయణస్వామిలు మాట్లాడుతూ ఒక వ్యక్తి పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లిలో వుండి ఇప్పుడు హిందూపురం పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో చేరాడని ఇతను, ఒక పార్టీ నుండి సస్పెండ్‌కు గురైన మరో వ్యక్తి ఇతర ఇద్దరు వ్యక్తులు కలిసి తమ వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. ఇలాంటి పనులు చేసేవారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని గీతకార్మికులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. న్యాయబద్దంగా కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న తమపై బురద చల్లేందుకు వీరు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని త్వరలో లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం ప్రాంతాల గీత కార్మికులందరు ఉన్నతాధికారులను కలిసి వారిపై ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

## పురుగు నివారణపై అవగాహన


వరి పంటను పరిశీలిస్తున్న ఎఒ

వరిగి, జనవరి 5 ప్రభాతవార్త : మండలంలోని ఊటుకూరు గ్రామంలో సాగులో వున్న వరి పొలాలను గురువారం మండల వ్యవసాయాధికారి విజయభారతి పరిశీలించారు. ఇందులో భాగంగా తెగుళ్లు, పురుగు నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామంలోని రైతులకు ఆమె సూచించారు. నారుమడి నుండి పొలంలో వరినాటుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె రైతులకు సూచించారు. నారు మొక్క కొన తుంచి నాటడం వల్ల తెగుళ్ళ, పురుగు నివారణ నుండి పంటను రక్షించుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె రైతులకు సూచించారు. ఈ కార్య క్రమంలో సిరి కల్చర్ అసిస్టెంట్ మంజుల, రైతులు పాల్గొన్నారు.

## శ్రీసమ్మద్‌శిఖర్జి క్షేత్రాన్ని కాపాడుకుందాం


నిరసన తెలుపుతున్న జైనులు

హిందూపురం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త : జైనుల అత్యంత ప్రవిత్రమైన శ్రీసమ్మద్‌శిఖర్జి క్షేత్రాన్ని కాపాడుకుందామని జైన సంఘం నాయకులు తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోని శ్రీసమ్మద్‌శిఖర్జి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడాన్ని నిరసిస్తూ గురువారం వారు నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో చారుకీర్తి, నాగేంద్రకుమార్, బాబులాల్, చంద్రకీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జిఒనెంబర్-1ని రద్దు చేయాలి


ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త : ర్యాలీలు, రోడ్ షోలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒనెంబర్-1ని రద్దుచేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను వైసిపి కాలరాస్తూ జిఒనెంబర్-1ని తెచ్చిందని ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ఈ జిఒ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జిఒను ఉపసంహరించుకోకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని జిఒ ప్రతులను దహనంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు, కొల్లకుంట అంజనప్ప, డిఇ రమేష్, షఫి, అంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి పరుపులు వితరణ


పరుపులు అందచేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త : ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ సొంత ఖర్చుతో పట్టణంలోని బాలాజీనగర్‌లోని వెంకటేశ్వర వృద్ధాశ్రమానికి వైకాపా నాయకులు పరుపులు అందచేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధుల సౌకర్యార్థం పరుపులు అందచేసినట్లు వైకాపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, కో ఆప్షన్ మెంబర్ రహమత్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన సాగుతోంది

### -రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామోహ్మన్‌చౌదరి
### - కంబదూరులో రోడ్డుమార్గంలోనే నిరసన ర్యాలీ
### - కళ్యాణదుర్గంలో ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
### -మాజీ ఎమ్మెల్యే వాగ్వివాదం


నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


ర్యాలీని అడ్డుకుంటున్న పోలీసులు

కళ్యాణదుర్గం -ప్రభాతవార్త : రోడ్డుపై ఎలాంటి ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలకు అసౌకర్యం కల్పించకూడదని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెం :1 ను వ్యతిరేకిస్తూ నియోజకవర్గవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిరసనలు వ్యక్తం చేస్తోంది. ఇందులో భాగంగా కంబదూరు మండలంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకూ నల్లబ్యాడ్జీలతో నల్లచట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, ఎమర్జెన్సీని తలపించేలా రాష్ట్ర ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని, చంద్రబాబునాయుడుకు పెరుగుతున్న ప్రజాదరణను చూసి భయపడుతున్న అధికారపార్టీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను అడ్డుకు నేందుకు బ్రిటిష్ కాలం నాటి జిఒ 1ను అర్ధరాత్రి అమలులోకి తెచ్చిందని దుయ్యబట్టారు. ఇదిలా ఉండగా కళ్యాణదుర్గంలో మాజీ ఎమ్మెల్యే హనుమం తరాయచౌదరి అధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ పోలీస్ స్టేషన్ వద్దకు రాగానే పట్టణ సిఐ తేజోమూర్తి అధ్వర్యంలో అనుమతులు లేకుండా రోడ్డుపై ర్యాలీలు ఎలా నిర్వహిస్తారని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు, పోలీసులుకు మద్య కాసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. పోలీసుల హెచ్చరికలను ఖాతరు చేయకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని నిరసన ధర్నా నిర్వహించారు. పోలీసులను అదేశాలను ఖాతరు చేయకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న కొందరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు యత్నించారు. రోడ్డుపై ఎలాంటి అంధోళనలు చేయకూడదని ప్రభుత్వం విడుదల చేసిన జిఒను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో రోడ్డుపైనే నిరసన ర్యాలీలు నిర్వహించడం విశేషం.

## ఆరాధనా మహోత్సవాల కరపత్రాల విడుదల


శ్రీ సద్గురు అన్నరానందబాబా అరాధనోత్సవాల కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం -ప్రభాతవార్త : మైసూరు సర్వధర్మ అశ్రమ పీఠాధిపతులు శ్రీ సద్గురు మమతమ్మ అమ్మ వారి సమక్షంలో శ్రీ సద్గురు అన్నరానందబాబా 20వ అరాధన, శ్రీ సద్గురు పార్వతీదేవి మాతాజీ 5వ అరాధనోత్సవాల కరపత్రాలను హొసదుర్గ అశ్రమంలో విడుదల చేసారు. ఈ సందర్బంగా ట్రస్ట్ సభ్యులు రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతిఏటా శివరాత్రి పర్వదినాన నిర్వహించుకునే అరాధనోత్సవాలను ఈ సంవత్సరం శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో ఫిబ్రవరి -18వ తేదిన అక్షయ ఈ-టెక్నో పాఠశాల అవరణలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ మమతమ్మ అమ్మవారిని పూర్ణకుంభాలతో కన్యలు అహ్వానించి, ఊరేగింపుగా వేడుకల సభాస్థలిని చేరుకుని అక్కడ పీఠాధిపులు ధర్మజ్యోతిని వెలిగించి అరాధనోత్సవాలను ప్రారంభింస్తారన్నారు. అనంతరం ధర్మపతాకాన్ని అవిష్కరించి, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ శ్వేతపావురాలను ఎగురవేస్తారన్నారు. అనంతరం ఉచిత అన్నదాన శిబిరాన్నిప్రారంభిస్తామన్నారు. సాయంత్రం జీవితాలలో వెలుగులు నిండాలని దీపదుర్గాదేవి దీపోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తారన్నారు. అనంతరం అశ్రమ వార్షిక నివేదిక, అధ్యాత్మిక కార్యక్రమాల విజేతలకు బహుమతుల పంపిణీ, అనంతరం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ పార్వతీదేవి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తారని, అనంతరం పవిత్రమైన గురుపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రస్ట్ సభ్యులు లింగప్రసాద్(వార్త)మంగళకుంట అధ్యక్షులు కెపి అంజనేయులు, కెఆర్‌పురం నాగరాజు, సత్యనారాయణ, రవి, అరాధనోత్సవాల నిర్వాహక కమిటీ దీపావాణి, లత, లక్ష్మిదేవి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే ఉన్నత ఉద్యోగావకాశాలు

### -డిప్యూటీ కలెక్టర్ శంకరయ్య
### -పాఠశాల వార్షికోత్సవంలో అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు


ఇమ్మానియేల్ పాఠశాల వార్షికోత్సవంలో డాన్సులు చేస్తున్న చిన్నారులు

కళ్యాణదుర్గం -ప్రభాతవార్త : నేడు మారిన గ్లోబల్ పరిస్థితుల దృష్ట్యా విద్య ద్వారానే ఉన్నత ఉద్యోగావకాశాలు వస్తున్నాయని, అందులోనూ విదేశాలలో ఉద్యోగావకాశాలు అందుకోవాలంటే ఇంగ్లీషుభాషలో ప్రావీణ్యతకు కూడా ప్రాధాన్యత పెరుగుతోందని డిప్యూటీ కలెక్టర్ శంకరయ్య పేర్కొన్నారు. ఇమ్మానియేల్ పాఠశాల 13వ వార్షికోత్సవ వేడుకల్లో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ దొణతిమ్మప్ప అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న వినయోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్‌కుమార్, దురదకుంట సర్పంచు అరుణ, ఎంపిటిసి సుజాత , హౌసింగ్ ఎఇ లోక్‌నాథ్‌చౌదరి, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, అర్‌ఐ కృష్ణ, దొణస్వామి, చన్నమల్ల, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి యాంకరింగ్ అకట్టుకోగా, విద్యార్థులు ప్రదర్శించిన గ్రూపు డాన్సులు అలరించాయి. సమావేశానికి ముందు విద్యాజ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, లక్ష్మి, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ


ఎపిటిఎఫ్ క్యాలెండర్,డైరీలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 05, ప్రభాతవార్త : మండలకేంద్రమైన కొత్తచెరువులోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్ ఎపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్లు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.మాధవ్, అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.త్రిమూర్తి, కార్యదర్శి ఆర్.చంద్రలు మాట్లాడుతూ, ఎపిటిఎఫ్ సుదీర్ఘంగా రాష్ట్ర విద్యాభివృద్ధికి అలాగే ఉపాధ్యాయ సమస్యల పట్ల శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎపిటిఎఫ్ కార్యవర్గ సమావేశంను ఈ నెల 8వ తేదిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నందున శ్రీసత్యసాయి జిల్లా నుండి అధికసంఖ్యలో ఎపిటిఎఫ్ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కొత్తచెరువు మండల అధ్యక్షులు సాయిశివ, సేవేనాయక్, బి.రవి, టి.భాస్కర్, చంద్రశేఖర్, అక్కులప్ప, కిష్టప్ప, మనోహర్, శివయ్య, జోష్నా, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ హాస్టళ్ళ నిర్వాహణకు ఎన్‌జిఓలకు ఆహ్వానం

కొత్తచెరువు, జనవరి 05, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి సమగ్రశిక్ష ఆదేశాల మేరకు జీవనోపాధి కొరకు వెళ్ళిన తల్లిదండ్రుల పిల్లల కొరకు సీజనల్ హాస్టళ్ళ నిర్వాహణ కొరకు ఆసక్తి కలిగిన, ప్రభుత్వ గుర్తింపు పొందిన స్వచ్ఛంధ సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు సమగ్ర శిక్ష ఛైర్మన్ బసంత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు. మూడు సంవత్సరాలకుపైగా స్వచ్ఛంధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రాంతంలో వలస వెళ్ళిన తల్లిదండ్రుల పిల్లల కొరకు హాస్టళ్ళు ఏర్పాటు చేసేందుకు తమ ప్రతిపాదనలను ఈ నెల 10వ తేది సాయంత్రం 4:00 గంటల లోపు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ కార్యాలయంకు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు www deosss.blogspot.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

## ఘనంగా తెదేపా నేత సాలక్కగారి శ్రీనివాసులు పుట్టినరోజు వేడుకలు


సాలక్కగారి శ్రీనివాసులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 05, ప్రభాతవార్త : మండలకేంద్రమైన కొత్తచెరువులోని నాలుగురోడ్ల కూడలిలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెదేపాసీనియర్ నాయకుడు సాలక్కగారి శ్రీనివాసులు పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం భారీ కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు, బండ్లపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా కల్పలతా రెడ్డి రెండవ సారి ఎంపికపట్ల హర్షం


కల్పలతా రెడ్డి

పుట్టపర్తిరూరల్, జనవరి 05, ప్రభాతవార్త : కృష్ణా, గుంటూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన అతితక్కువ కాలంలోనే విద్యారంగ సమస్యల పట్ల పట్టుసాధించి రాష్ట్రంలోని అన్ని క్యాడర్లు, కేటగిరేల ఉపాధ్యాయ, అధ్యాపకుల అభిమానాన్నిచూరగొని అన్ని సంఘాల వారికి ఆత్మబంధువుగా నిలిచిన కల్పలతా రెడ్డి రెండవ సారి కూడా వైఎస్‌ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నియమించడం పట్ల ఆ ఫెడరేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఆమె నాయకత్వంలో ఉపాధ్యాయుల సమస్యలు అన్ని పరిష్కారం చూపి సంఘాన్ని మిరంత బలోపేతం చేసి ఉపాధ్యాయులందరి ఆదరాభిమానాలు చూరగొంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారినలో వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు పి.వి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, ఇంద్రప్రసాద్, జయరామిరెడ్డి, శివయ్య, గంగాధర్ రెడ్డి, రామకృష్ణరెడ్డి, కేశవరెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.

## బైరవాని తిప్ప ప్రాజెక్టులో వ్యక్తి మృతి


గొల్ల బాలరాజు మృతదేహం

గుమ్మఘట్ట, జనవరి 5 ప్రభాతవార్త : బైరవాని తిప్ప ప్రాజెక్టులో గురువారం బ్రహ్మసముద్రం మండలం తిప్పయ్య దొడ్డిగ్రామానికి చెందిన గొల్ల తిప్పేస్వామి కుమారుడు బాలరాజు (28)అనే వ్యక్తి మృతి చెందినట్లు గుమ్మఘట్ట పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీత తెలిపారు.

## ప్రజలారా " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి "

### రాష్ట్రంలో పాలకులుగా " చంద్రబాబు... లేక జగన్‌రెడ్డి ..." ఎవరు సమర్థులు - టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్


నాగసముద్రం గ్రామంలో " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ తదితరులు.

గుంతకల్లు, జనవరి 04 ప్రభాతవార్త : రాష్ట్రంలో పాలకులుగా సమర్థులైన నాయకుల పట్ల జాగృతం కావాలని, రాష్ట్ర రాజధాని విషయంలో మూడు రాజధానులంటూ అయోమయ పరిస్థితిలో విచిత్ర ధోరణి ప్రకటనలు చేస్తున్న రాజన్నరాజ్యం అంటూ ముఖ్యమంత్రిగా జ"గన్"రెడ్డి నేతృత్వంలోని మూడున్నర యేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన పట్ల " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " అన్న ధోరణి ప్రజలలో ఉందని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర కమిటీ అధినేత చంద్రబాబు ఆదేశాల ఉత్తుర్వుల మేరకు చేపట్టిన " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని నాగసముద్రం పంచాయితీ గ్రామంలో ఆయన ఇంటింటా పరామర్శిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి వైకాపా ప్రభుత్వ పనితీరులో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, ఆక్రమణ, అన్యాయాలతో కూడిన రాక్షసపాలన పట్ల ప్రశ్నించాలని ఆయన ప్రచారం సాగించారు. నాడు జగన్‌రెడ్డి పాదయాత్రలో ఒక్క అవకాశమంటూ ప్రజలను మభ్యపెట్టి గత మూడున్నర యేళ్లుగా సాగుతున్న వైకాపా ప్రభుత్వ పాలనలో ఓవైపు ధరల పెరుగుదలతో ప్రజలకు బ్రతుకే భారంగాను, మరోవైపు భాదుడే భాదుడు తీరులో అధిక ధరలతో సంక్షోభంను గురిచేస్తున్న తీరు నిదర్శనంగా " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " అన్న ప్రస్తుత తలంపుతో మీలో చైతన్యం రావాలన్నారు. రానున్న భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర సంక్షేమమా... రాష్ట్ర సంక్షోభమా... అన్న అంశం మీరే నిర్ణయించాల్సిన ఆవశ్యకతతో ఇప్పటికైనా ప్రతిఒక్కరూ జాగృతమై వైకాపా పాలనలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " అన్న ధోరణిలో ప్రస్తుతం ప్రజలు విస్తుపోతున్న తీరులో ముఖ్యంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతోకూడి అభివృద్ధిపాలన అందించడం లక్ష్యంగాఉందన్నది నగ్నసత్యమన్నారు. రాష్ట్రంలో పాలకులుగా " చంద్రబాబు రావాలని, జగన్‌రెడ్డి పోవాలన్న తీర్పులో భాగంగా " మీ నిర్ణయంలో ఎవరు రావాలి... ఎవరు పోవాలి... అంటూ ప్రశ్నిస్తూ ప్రచారం సాగించగా ప్రజలు మాత్రం తమకు ప్రజా సంక్షేమ పాలన కావాలని, సంక్షోభ పాలన పోవాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబు సమర్థుడంటూ ప్రతినోటా వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల సమరంలో తెలుగుదేశం పార్టీకి అండగా మీ అమూల్యమైన ఓటు హక్కుతో రామరాజ్య పాలనగా దిశగా చంద్రన్న నేతృత్వంలో సంక్షేమ పాలనను స్వాగతించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కెసి హరి, ఆర్.పవన్‌కుమార్‌గౌడ్, ఆర్.అనిల్‌కుమార్‌గౌడ్‌లతో పాటు టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిపై అనంత వెంకటరెడ్డి ముద్ర ప్రత్యేకమైనది

మొదటిపేజి తరువాయి...ఘనత అనంత వెంకటరెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తమ కుటుంబానికి ఎంతో ఆప్తులని గుర్తు చేశారు. హంద్రీనీవా సాధనలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ రాజకీయాలు చేశారని, జిల్లాకు పెద్ద మనిషిగా అనంత వెంకటరెడ్డికొనసాగారని కొనియాడారు. డిప్యూటీమేయర్లు కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఎకెఎస్ ఫయాజ్‌తో పాటు పలువురు వైకాపా సీనియర్ నేతలు, కార్పోరేటర్లు, వివిధ కారోపరేషన్ల డైరెక్టర్లు పాల్గొని అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దివంగతనేత అనంత వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంత సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డి, అనంత మీన, ప్రొఫెసర్ విద్యా సాగర్‌రెడ్డి, మాలతి, సువర్ణ, అనంత లిఖిత్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, నవ్యత, వికాస్‌రెడ్డిలతోపాటు పలువురునాయకులు పలు కార్పోరేటర్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌కి కంప్యూటేర్లు వితరణ

### - వైఎస్‌ఆర్‌సిపి యువనాయకుడు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి


కంప్యూటర్లను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్, జనవరి 5 ప్రభాతవార్త : మండలపరిధిలోని నేమకల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 2 లక్షలు విలువ చేసే 5 కంప్యూటర్లు, కలర్‌ప్రింటర్ ఒకటి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు కాపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వితరణగా ఇచ్చారు. గురువారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాఠశాలలోని కంప్యూటర్లను వారి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. విద్య, వైద్యం, సేవ చేయడం భగవంతుడు మాకు ఇచ్చిన వరమని ఎంతో మంది పేదలకు వైద్య సహాయం, ఉచిత వివాహాలు, విద్య సహాయం అందించడం మా కుటుంబ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి భగవంతుడు సహకరిస్తే మరెన్నో మంచి పనులు చేయడానికి వెనుకంజ వేయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రమేష్, సర్పంచు పరమేశ్వర, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి చిక్కన్న, మహేంద్ర, స్కూల్‌కమిటీచైర్మన్ హనుమంతరాయ, శాంతయ్య, మల్లప్ప, వన్నూరుస్వామి, సచివాలయ కన్వీనర్లు జగన్, అంజి, పాఠశాల హెచ్‌ఎంలు అనిత, మహబూబ్‌బీ, వారితోపాటు వైఎస్‌ఆర్ సిపి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 13,43,312 మంది ఓటర్లు

### -2023 తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన కలెక్టర్


2023 తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 05, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 13,43,312 మంది ఓటర్లు ఉన్నట్లు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ బసంత్‌కమార్ తెలిపారు. ఈ మేరకు స్పెషల్ సమ్మర్ రివిజన్‌లో భాగంగా గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు తుదిజాబితా-2023ను కలెక్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తుది ఓటర్ల జాబితాను విడుదల చేసేందుకు కృషి చేసిన అధికారులను అభినందించారు. ఇంకా ఎవరైనా 18 సంవత్సరాలు నిండి ఉంటే www.ceoandhra.nic.in లేదా nvsp పోర్టల్ ద్వారా అర్హులైన వారు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జిల్లాలో 6,73,955 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,69,294 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 63 మంది ఉన్నట్లు తెలియజేశారు. ఇందులో నూతనంగా 7,134 మంది నమోదు చేసుకోగా, అందులో 3,395 మంది పురుష ఓటర్లు, 3,739 మంది మహిళా ఓటర్లు నూతనంగా పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. మడకశిర నియోజకవర్గంలో 1,05,099 మంది పురుష ఓటర్లు, 1,02,334 మంది మహిళా ఓటర్లు, హిందూపురం నియోజకవర్గంలో 1,17,957 మంది పురుష ఓటర్లు, 1,15,407 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 18 మంది, పెనుకొండ నియోజకవర్గంలో 1,12,977 మంది పురుష ఓటర్లు, 1,10,549 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 3 మంది, పుట్టపర్తి నియోజకవర్గంలో 1,00,042 మంది పురుష ఓటర్లు, 1,00,856 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 13 మంది, ధర్మవరం నియోజకవర్గంలో 1,16,541 మంది పురుష ఓటర్లు, 1,17,612మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 19 మంది, కదిరి నియోజకవర్గంలో 1,21,339 మంది పురుష ఓటర్లు, 1,22,536 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్లు 10 మంది ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, కలెక్టరేట్ తహశీల్దార్ శ్రీనివాసులు, ఐటి సపోర్టర్ కల్పన, పుట్టపర్తి ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్లు రామకృష్ణారెడ్డి, అశ్వర్థనారాయణ, శ్రీనివాసరెడ్డి, కదిరి ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బజ్జప్ప కుమారుడుని పరామర్శించిన ఎమ్మెల్యే తిప్పేస్వామి


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర టౌన్, జనవరి 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని రెండు రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్‌లో గాయపడిన మాజీ ఎంపిపి బజ్జప్ప కుమారుడిని గురువారం హిందూపురంలోని బాలాజీ ఆసుపత్రిలో మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. అనంతరం చేతికి జరిగిన శస్త్ర చికిత్స గురించి తెలుసుకుని స్థానిక డాక్టర్‌తో మాట్లాడిమెరుగైన వైద్యం అందించాల్సిందిగా ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు మండలకన్వీనర్ సింగిల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, సర్పంచు దేవల నాయక్, ఎడిసిసి బ్యాంకు డైరెక్టర్ కారుణ్య రాజశేఖర్, నాయకులు మల్లేశప్ప, నారాయణస్వామి, దివాకర్, గురు సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియు విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- విద్యార్థి యువజన సంఘాల నేతలు



విసితో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

అనంతపురం జెఎన్‌టియు విద్యార్థి చాణిక్య ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్‌ఛాంబర్ ముందర ధర్నా నిర్వహించారు. అనంతరం విసిని కలిసి బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం, పిడిఎస్‌యు నగర అధ్యక్షులు బండారు శంకర్, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి, అనంత హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు సోమర రాహుల్ మాట్లాడుతూ.. అనంతపురం జెఎన్‌టియు కళాశాలలో సెకండ్ ఇయర్ ఈసీఈ చదువుతున్న చాణక్య గురువారం తెల్లవారుజామున బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అర్ధరాత్రి సమయంలో భవనంపైకి ఎలా వెళ్లాడు సిసి కెమెరా ఫుటేజీ ఎందుకు పనిచేయడం లేదు వీటన్నింటిని చూస్తావుంటే విద్యార్థి మృతి పైన పలు అనుమానాలకు దారి తీస్తోందన్నారు. అదే విధంగా గతంలో కూడా ఇదే కళాశాలలో ర్యాగింగ్ పేరుతో చాలా మంది ర్యాగింగ్ చేస్తూ కళాశాల యాజమాన్యానికి పట్టుపడడం జరిగింది. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలని ఈ విషయంపైన విసిని విద్యార్థి యువజన సంఘాలు కలిసి కమిటీ వేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది.

# మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి



నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం కళ్లకు గంతలు కట్టుకుని విద్యార్థి నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూర్ పరమేష్, బిసి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృధ్వి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రచారంలో ముందుంది కానీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో వెనకంజిలో పడిపోయింది. మరీ ముఖ్యంగా వెనకబడిన వర్గాలు బిసి, ఎస్టీ, ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం గుడ్డిగా కళ్లు మూసుకుని పోయి తన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది దానికి ప్రధాన నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిబాబు, వినోద్, కిరణ్, సాగర్, రవికాంత్, విజయ్, బిసి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ సంఘం నాయకులు దిలీప్, నాగరాజు, రాజు, ఏఐఎస్ఎఫ్ ఆనంద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకత్వ లక్షణాలు, సంఘ అభివృద్ధిపై శిక్షణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త



స్వామి వివేకానందకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యువత నాయకత్వం లక్షణాలు, సంఘ అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని అనంతపురం డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత దేశానికి వెన్నముఖ అనియువతతో దేశ అభివృద్ధి సాధ్యమని, దేశ ప్రగతి యువతపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్ మాట్లాడుతూ.. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని తమ తమ లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ విష్ణుప్రియ మాట్లాడారు.

# చీకటి జీఓ రద్దు చేయాల్సిందే



విలేకర్లు సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ఆత్మకూరు జనవరి 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో చంద్రబాబుకు ప్రజలు నీరాజనాలు పడుతంటే వైకాపా ప్రభుత్వం చీకటి జీఓలను తెచ్చి సభలను అడ్డుకుంటున్నారని తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పంలో తెదేపా అధినేత పర్యటనను అడ్డుకోవాలని కార్యకర్తలపై పోలీసు లాఠీఛార్జీ చేయడంపై మండిపడ్డారు. రాష్ట్రంలో సభలు, సమావేశాలు, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించాలని వైకాపా ప్రభుత్వం చీకటి జీఓలను తీసుకురావడం సిగ్గుచేటని, ఓటమి భయంతోనే జగన్ కుతంత్రాలకు తెగబడుతున్నారని శ్రీనివాసులు ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి జీఓలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అక్కులప్ప, కందుల ఓబుళపతి, రాందాసు, బొమ్మయ్య, బాబా, రవీంద్రరెడ్డి, మాజీ కన్వీనర్ వేణుగోపాల్, పెద్దలక్ష్మక్క, చెన్నమ్మ, ఎన్.బి.కె ఫ్యాన్స్ మండల అధ్యక్షులు పూల ఓబుళపతి, మెకానిక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి సదరం స్లాబ్ బుకింగ్

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

సదరం ధృవీకరణ పత్రాలు పొందేందుకు స్లాబ్ బుకింగ్‌లు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు స్లాట్లు అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. స్లాట్లు బుక్ చేసుకున్న వారికి రాష్ట్ర వ్యాప్తంగా వైద్యశాఖ 171 ప్రభుత్వాసుపత్రుల్లో ఆర్థోపెడిక్, మానసిక, కంటి, ఈఎన్‌టి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి శాశ్వత ధృవీకరణ పత్రాలిస్తారు.

# తత్కాల్ పద్ధతిలో ఓపెన్ స్కూల్‌లో ప్రవేశం కొరకు అవకాశం

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ పదవతరగతి, ఇంటర్మీడియెట్ కోర్సులలో 2022-23 సంవత్సరమునకు గాను అడ్మిషన్ పొందడానికి తత్కాల్ ఫీజు కింద జనవరి 5 నుంచి జనవరి 7 వరకు అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. తత్కాల్ పద్ధతిలో అడ్మిషన్ ఫీజుకు అదనంగా పదవ తరగతికి రూ.400, ఇంటర్మీడియెట్‌కు రూ.500లను చెల్లించ వలసి ఉంటుంది.

# ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

- జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



కారుణ్య నియామక పత్రాలను అందిస్తున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త

జిల్లా పరిషత్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్‌లో పనిచేస్తూ గతంలో మృతి చెందిన వారి కుటుంబీకులకు కారుణ్య నియామకం కింద ఆరు మందికి పార్టీ ఆఫీస్ సబార్డినేటర్లుగా గురువారం జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా నియామక ఉత్తర్వులను అందించారు. ఇందులో కవిత, మండల ప్రజా పరిషత్ రాయదుర్గం, తులసి (మండలప్రజా పరిషత్ పరిగి), తేజస్విని బాయి (జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల, నల్లమాడ), బాబా (మండలప్రజా పరిషత్ తలుపుల), ప్రవీణ్‌కుమార్ జిల్లా ప్రజా పరిషత్ అనంతపురం, శ్రీకాంత్ మండలప్రజా పరిషత్ కళ్యాణదుర్గంలలో నియమిస్తూ ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. అంకిత భావంతో పనిచేసి సంస్థకు గుర్తింపు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శ్రీనివాసులు, పెద్దవడుగూరు జడ్పీటిసి భాస్కర్‌రెడ్డితోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు అనంత వెంకటరెడ్డి

- బిసి సంఘాల జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన సామాగ్రిని అందిస్తున్న అనంత చంద్రారెడ్డి, బిసి రమేష్‌గౌడ్

జిల్లా అభివృద్ధిలో నేటి తరం నేతలకు మార్గ దర్శకంలో ఆదర్శ ప్రాయుడు దివంగత నేత అనంత వెంకటరెడ్డి అని బిసి సంఘాల జేఏసి రాష్ట్ర ప్రధాన కార్దయర్శి బిసి రమేష్‌గౌడ్ కొనియాడారు. దివంగత నేత అనంత వెంకటరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన కిట్లను వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి చేతులు మీదుగా బిసి రమేష్‌గౌడ్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో అనంత వెంకటరెడ్డి తనదైన ముద్రను వేసుకున్నారని పేర్కొన్నారు. జిల్లాకు సాగు నీటి సాధనలో అనంత వెంకటరెడ్డి చేసిన కృషి మరువలేనిదని, ఆయన చేసిన దానికి గుర్తింపుగా హంద్రీనీవా ప్రాజెక్టు అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నామకరణం చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్పోరేటర్ సైఫుల్లా బేగ్, వాసగిరి నాగ్, లక్ష్మినారాయణ, రామ్మోహన్‌గౌడ్, ఆదినారాయణగౌడ్, సురేష్, సుమకిరణ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డికి ఓటమి తప్పదు



ఇదేం ఖర్మ కార్యక్రమంలోని దృశ్యాలు

గార్లదిన్నె, జనవరి 5 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర యంలో చేపట్టినటువంటి రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్న శింగనమల నియోజకవర్గ తెలుగు దేశ పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు తుగ్లక్‌పాలన పరిపాలిస్తుండడం జరుగుతోందని అధికార పార్టీకి ఒక నిబంధనలు ప్రతిపక్షంకు మరోనిబంధనలు కేటాయిస్తూ ఎక్కడ రోడ్ షోలు ర్యాలీలు లేకుండా చేయడం ఏ ప్రభుత్వం కూడా చేపట్టడం లేదని అలాంటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం చంద్రబాబునాయుడు పై ఆదరణ చూపుతున్నటువంటి కార్యకర్తలను ఏదో ఒక రకంగా ఇబ్బంది పెట్టాలనేటువంటి దానిలో భాగంగా ఇలా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలక న్వీనర్ పాండు సుధాకర్‌రెడ్డి, మాజీ తెలుగు రైతే మండల అధ్యక్షులు ఎస్.వి.రమణాచౌదరి, బాబయ్య, కోమల్‌రెడ్డి, హోటల్‌గౌస్ పాత కల్లూరు తిరుపాల్, ఇల్లూరు సుంక శ్రీనివాసులు, క్లస్టర్ అంజి, మాజీ ఎంపిపి నాగరాజు, మునిశేఖర్, డాబా జగదీష్ పాల అశోక్‌కుమార్, ఎగువపల్లి రామచంద్ర, కణంపల్లి హరిప్రసాద్‌రెడ్డి, నరేష్; మదమంచి శ్రీధర్ ప్రవీణ్‌కుమార్ గౌడ్, గుత్త బాలకృష్ణ, గుర్రం శ్రీనివాసులు, రాంభూపాల్‌రెడ్డి, పెనకచర్ల నరసింహారెడ్డి, కొప్పలకొండ పుల్లన్న, ఆదినారాయణ, ఎస్సీ సెల్ వెంకటేష్, ఎంపిటిసి సురేంద్ర, కొత్తపల్లి గంగాధర్, మాజీ ఎంపిటిసి సుందరయ్య, బూదేడు సంగప్ప, నాగభూషణ, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్ స్కూల్‌కి రూ.3 లక్షలు ఫైన్

- జీవో నెం:1లోని నిబంధనలు పాటించకపోవడమే కారణం

- డిప్యూటీ డీఈవో విచారణలో వెలుగులోకి

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త



రామన్ స్కూల్ (ఫైల్)

అనంతపురం పట్టణంలోని రామన్ ప్రైవేట్ స్కూల్‌కి రూ.3 లక్షలు ఫైన్ వేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం పట్టణంలో సాయినగర్ మొదటి క్రాస్ చివర్లో ఉన్న రామన్ ప్రైవేట్ స్కూల్లో కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ 9వ తరగతి చదువుతున్నాడు. ఆ విద్యార్థి ఆ స్కూల్లోనే ప్రేమ వ్యవహారం నడుపుతున్నారనే కారణంతో ఆ స్కూల్ కరస్పాండెంట్ రామాంజినేయులు (రిటైర్డ్ ఈఈ) ఆ విద్యార్థిని చితకబాది గత ఏడాది డిసెంబర్ 22న ఇంటికి పంపించేశాడు. దీంతో ఆ విద్యార్థి అవమానం భరించలేక ఆ మరుసటి రోజు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు రామన్ స్కూల్ వద్ద ఆందోళన కూడా చేశారు. బాధిత విద్యార్థి తల్లిండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూడేరు పోలీసులు కేసు నమోదు చేసుకుని కరస్పాండెంట్‌ని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. ఆ రోజు డీఈవో ఆదేశాల మేరకు అనంతపురం డీవైఈవో పద్మప్రియ విచారణ చేయడానికి ఆ స్కూల్‌కి వెళ్ళారు. జీవో నెం:1లోని ప్రభుత్వ నిబంధనలను ఆ యాజమాన్యం పాటించడం లేదని విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆ విచారణ నివేదిక ఆధారంగా ఆర్జేడీ-డీఈవో ఆ స్కూల్ యాజమాన్యంకు రూ.3 లక్షలు ఫైన్ వేశారు. సమ్మెటివ్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సీజ్ చేసి స్కూల్లో కేవలం 8,9,10 తరగతులు మాత్రమే ఓపెన్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. ఆ విషయాలనే తెలియజేస్తూ ఆర్జేడీ-డీఈవో ఒక నోటీసు జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాము ఫైన్ కట్టలేమని యాజమాన్యం వివరణ ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఈ నేపథ్యంలో ఆర్జేడీ-డీఈవో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

# సీజైన ప్రథమ చికిత్స కేంద్రాలు తెరుచుకోవటంలో ఆంతర్యమేమిటి..?

- డిసెంబర్ 27న ఎందుకు సీజ్ చేశారు.. జనవరి 4న ఎందుకు తెరిచారు

- జిల్లా వైద్యాధికారులు, ఆర్ఎంపీల మధ్య కుదిరిన ఒప్పందమేమిటి..?

పామిడి, జనవరి 05 ప్రభాతవార్త



సీజై వారం అనంతరం తెరుచుకున్న ప్రథమ చికిత్స కేంద్రాలు

గత డిసెంబర్ 27న డిపిఎంఒ చెన్నకేశవులు, సహఅధికారి త్యాగరాజు పామిడిలో చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సూది మందు, సెలన్ బాటిల్ ఎక్కిస్తూ ప్రథమ చికిత్స కేంద్రాల్లో బెడ్స్ సైతం సమకూర్చుకున్న ఎద్దులపల్లి, బిసిసి రోడ్డుల్లోని వరలక్ష్మి, శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేయగా కేవలం వారం రోజుల్లో (జనవరి 4న) తిరిగి తెరుచుకోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఆర్ఎంపీలు నిబంధనలను పాటిస్తూ రోగుల గాయాలకు డ్రెస్సింగ్ చేస్తూ ప్రథమ చిక్సిను మాత్రమే అందజేయాలని సూదిమదు, సెలన్ బాటిల్స్ చికిత్స చేయరాదని ప్రభుత్వ మార్గదర్శకాలను అతిక్రమించి వైద్యసేవలను అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన డిపిఎంఒ చెన్నకేశవులు, సహఅధికారి త్యాగరాజు సీజ్ కాబడిన ప్రథమ చికిత్స కేంద్రాల ఆర్ఎంపీలు జిల్లా వైద్యాధికారిని సంప్రదించి తమ సంజాయిషీ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తనిఖీల సమయంలో వారు విలేఖరులకు తెలియజేయటం అందరికీ తెలిసిందే. ఈక్రమంలో రోజుల తరబడి అనంతపురంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి తిరిగిన ఆర్ఎంపీలు ఎట్టకేలకు బుధవారం ప్రథమ చికిత్స కేందాలను తెరుచుకుని యథావిధిగా తమ కార్యకళాపాలను కొనసాగిస్తున్నారు. ఆర్ఎంపీలకు జిల్లా వైద్యాధికారికి మధ్య ఏవిధమైన చర్చలు జరిగాయి.. చర్చలో జిల్లా వైద్యాధికారి ఆర్ఎంపీలకు ఎలాంటి అనుమతులిచ్చారు.. ప్రభుత్వ నిబంధనలు ఏమిటి.. డిసెంబర్ 27న అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలను ఎందుకు సీజ్ చేశారు.. జనవరి 4న తెరుచుకోవటానికి అనుమతులు ఎందుకు ఇచ్చారన్నది బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనావుందన్నది పలువురి వాధన. ఆర్ఎంపీలు మాత్రం జిల్లా వైద్యాధికారితో మేము చర్చలు జరిపి ఒక ఒప్పందానికి వచ్చామని తెలియజేస్తున్న నేపద్యంలో వారి మధ్య ఎలాంటి ఒప్పందం కుదిరింది అది ఏమిటన్నది చర్చానీయాంశంగా మారింది.

## మిగిలిన ప్రథమ చికిత్స కేంద్రాల మాటేంటి..?

ఇదివరకు పామిడిలో పర్యటించి ఆకస్మిక తనిఖీలను చేపట్టిన అధికారులు వరలక్ష్మి, శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేసి విగిలిన ప్రథమ చికిత్స కేంద్రాల్లో తనిఖీ చేయకపోవటం పలు విమర్శలకు తావిస్తోంది. రెండు ప్రథమ చికిత్స కేంద్రాల్లో రాబడిన సమాచారం మేరకు తనిఖీలను నిర్వహించారా.. లేక ఎవరైనా ఫిర్యాధు చేయగా తనిఖీలను చేపట్టారా.. ఆకస్మిక తనిఖీల్లో బాగమైతే మిగిలిన ప్రథమ చికిత్స కేంద్రాల్లో తనిఖీలు చేపట్టకపోవటం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పలువురు ఆర్ఎంపీలు తమ ప్రథమ చికిత్స కేంద్రాల ప్రక్కనే వారే సొంతంగా మెడికల్ స్టోర్స్‌ను పెట్టుకుని ప్రథమ చికిత్స కేంద్రంలో రోగికి వైద్యం అందించి ఆయనే ప్రక్కనున్న మెడికల్ స్టోర్‌లోకి వెళ్ళి మందులను తీసుకొచ్చి రోగుల వద్ద రూ.వందల సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తుండటం బహిరంగ రహస్యమే. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి పామిడి పట్టణం, రూరల్ ప్రాంతాల్లో ఎన్ని ప్రథమ చికిత్స కేంద్రాలు ఉన్నాయి.. వాటిలో ఆర్ఎంపీలు నిబంధనలకు అనుగుణంగా వైద్యసేవలను అందిస్తున్నారా.. వారికి ఉండవలసిన అర్హతలు ఏమిటి.. వారు ఏయే రోగాలకు వైద్యసేవలను అందించాలి.. ఏయే రోగాలకు వైద్యసేవలు అందించకూడదు.. మెడికల్ స్టోర్స్ ఎన్ని.. వాటిలో కంపెనీ మెడిసిన్స్ విక్రయిస్తున్నారా.. లేక జనరిక్ మందులను విక్రయిస్తున్నారా.. అసలు మెడికల్ స్టోర్స్ ప్రస్తుతం ఉన్నటువంటి వారిపైనే సర్టిఫికెట్స్ ఉన్నాయా.. లేకపోతే ఎవరి పేరుతో ఉన్నాయి.. మరొకరి సర్టిఫికెట్స్‌తో మెడికల్ స్టోర్స్ నడుపుకోవచ్చా.. వీటన్నింటిని పరిశీలించటానికి ఓ కమిటీని రూపొందించి ప్రథమ చికిత్స కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందించాల్సిన వైద్యసేవలపై బోర్డులను ప్రదర్శించేలా ఆదేశాలను జారీ చేస్తూనే మెడికల్ స్టోర్స్‌ల్లో జనరిక్ మందులను విక్రయించకుండా చర్యలు చేపట్టి నిబంధనలను అతిక్రమిస్తూ వైద్యసేవలను అందిస్తున్న ఆర్ఎంపీలు, జనరిక్ మందులను విక్రయిస్తున్న మెడికల్ స్టోర్స్‌ను సీజ్ చేస్తూనే నిర్వాహకులను కఠినంగా శిక్షిస్తూ ప్రజారోగ్యాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్న జగన్ సర్కార్

- కుప్పంలో చంద్రబాబును అడ్డుకోవటం దుర్మార్గం



చంద్రబాబును అడ్డుకోవటాన్ని నిరశిస్తూ ర్యాలీ చేస్తున్న టిడిపి శ్రేణులు

పామిడి, జనవరి 05 ప్రభాతవార్త

ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రశ్నిస్తున్న గొంతులను జగన్మోహన్‌రెడ్డి సర్కార్ నొక్కేస్తోందని టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. టిడిపి అధినేత, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించటాన్ని వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవటం ధుర్మార్ఘమని రాత్రికి రాత్రి తీసుకొచ్చిన జి.ఓను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీని చేపట్టిన ఆపార్టీ శ్రేణులు మానవహారాన్ని నిర్వహించారు. జగన్ రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. దనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న పాలకులు ప్రజాభ్యున్నతిని మరచి జీవించే హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబునాయుడుకు వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే సభలు, సమావేశాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అంటూ రాత్రికి రాత్రి జి.ఓను తీసుకురావటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేస్తున్న ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# 100 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త



పట్టుకున్న బొలేరో పికప్ వాహనం చూపుతున్న సెబ్ అధికారులు

అనంతపురంజిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ ఇ.నాగేంద్రుడు ఆదేశాల మేరకు అనంతపురం సెబ్ ఇన్స్‌పెక్టర్ ఆర్.రవిచంద్ర సిబ్బందితో అనంతపురం తపోవనం కూడలి వద్ద విశ్వసనీయమైన సమాచారం మేరకు బొలెరో పికప్ వాహనాన్ని ఆపి తనిఖీ నిర్వహించగా అందులో ముగ్గురు మగ వ్యక్తులు కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డారు. సదరు వ్యక్తుల వివరాలు కర్నూలు జిల్లా, తుగ్గలి మండలం, మరెళ్ల గ్రామానికి చెందిన మల్లికార్జున గౌడ్, బోయ రాజశేఖర్, రాంపల్లి గ్రామానికి చెందిన ఎన్.రమేష్, వీరు ముగ్గురు కర్ణాటక రాష్ట్రం నగులమడకలో ఒక బార్‌లో 100 కార్టన్‌బాక్సులలో మొత్తం 9216 టెట్రా పాకెట్లు మద్యం కొనుగోలు చేసి కర్నూలు జిల్లా, తుగ్గలి మండలం, మరెళ్ల గ్రామంలో అమ్ముటకు గాను బొలెరో పికప్ వాహనంలో అక్రమంగా రవాణా చేస్తూ మార్గ మధ్యంలో అనంతపురం సెబ్ అధికారులకు పట్టుబడ్డారు. సదరు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, మద్యంను , బొలెరో పికప్ వాహనంను సీజ్ చేసి అనంతపురం సెబ్ స్టేషన్‌లో కేసు నమదు చేయడమైంది. గురువారం ముగ్గురిని జుడీషియల్ రిమాండ్‌కు తరలించడమైంది. ఈ దాడులలో అనంతపురం సెబ్ ఇన్స్‌పెక్టర్ ఆర్.రవిచంద్ర, సెబ్ స్పెషల్ టీం ఇన్స్‌పెక్టర్ నాగేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌కు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అనంత వెంకటరెడ్డి

-రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,జనవరి05ప్రభాతవార్త



అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద నివాలర్పిస్తున్న రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్‌కు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అనంత వెంకటరెడ్డి అని అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, వార్డు సభ్యులు తెలిపారు. గురువారం అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, వార్డు సభ్యులు, నాయకులతో కలసి నగరంలో ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి, రోటరీపురంలో గల ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘన నివాళిర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పడుతున్న బాధలు, కరువు పారదోలడానికి సత్పంకల్పంతో ముందుకు సాగి వైఎస్ఆర్‌కు స్ఫూర్తిగా నిలిచారన్నారు. జిల్లాకు సాగు, తాగునీటితో పాటు కృష్ణా జలాలు తీసుకరావడంలో ఆమన కృషి ఎంతో ఉందన్నారు. ఆయన సేవలకు గుర్తుగానే డాక్టర్ వైఎస్ఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి అవగానే హంద్రీనీవాకు అనంత వెంకటరెడ్డి హంద్రానీవా సుజల స్రవంతి పథకంగా పేరుపెట్టడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలందరికి అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. కావున ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంపేట వార్డు సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంత వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం

- రాప్తాడు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్‌రెడ్డి

అనంతపురం రూరల్, జనవరి05ప్రభాతవార్త:



వరప్రసాద్‌రెడ్డి

దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్‌కు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అనంత వెంకటరెడ్డి ఆదే విధంగా జిల్లా ప్రజలకు అనంత వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయమని రాప్తాడు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం అనంత వెంకటరెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా నగరంలో ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి రాప్తాడు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్‌రెడ్డితో పాటు వైకాపా నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళిర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పడుతున్న బాధలు, కరువు పారదోలడానికి సత్పంకల్పంతో ముందుకు పాగి వైఎస్ఆర్‌కు స్ఫూర్తిగా నిలిచారన్నారు. జిల్లాకు సాగు, తాగునీటి తో పాటు కృష్ణా జలాలు తీసుకరావడంలో ఆమన కృషి ఎంతో ఉందన్నారు. ఆయన సేవలకు గుర్తుగానే డాక్టర్ వైఎస్ఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి అవగానే హంద్రీనీవాకు అనంత వెంకటరెడ్డి హంద్రానీవా సుజల స్రవంతి పథకంగా పేరుపెట్టడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలందరికి అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. కావున ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు.

# మొక్కజొన్నలో ఎండుతెగులు నివారణ



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

బుక్కరాయసముద్రం జనవరి 5 ప్రభాతవార్త

మొక్కజొన్నలో ఎండు తెగులు నివారణ కు వాతవరణంలో మార్పుల వలన ఎండుతెగులు వస్తుందని మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రేగడికొత్తూరు గ్రామంలో మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగ రైతులతో మాట్లడుతు రాత్రి సమయంలో చలి తీవ్రత ఎక్కవగా ఉన్నందువలన ఎండు తెగులు వస్తుందన్నారు. దీని నివారణకు లీటర్ నీటికి మాంకోజెబ్ 2గ్రాములు లేదా కార్బన్డిజమ్ 1.5గ్రాములు లీటర్ నీటికి లేదా హేక్సకొనా జోలు 2మిల్లీలీటర్ లులీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవదిలో రెండుధపాలు పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య, ఆయనతోపాటు క్షేత్రస్థాయి పర్యటనలో గ్రామ సహాయకులు శ్రీనివాసులు రైతులు తదితిరులు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

బుక్కరాయసముద్రం జనవరి 5 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తు ఎంపిడిఓ

గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపిడిఓ తేజోత్స్న అన్నారు. గురువారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో చెత్తనుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వారు పంచాయితీ సిబ్బందితో మాట్లడుతు గ్రామంలో సేకరించిన చెత్తను ఎస్డబ్ల్యూపిసి కేంద్రాలకు తరలించి అక్కడ వ్యర్థాల నుండి వానపాములతో తయారయ్యే వర్మి కంపోస్ట్‌ను తయారుచేయడం జరుగుతుందన్నారు. దీని పై ప్రజలకు పూర్తిగ అవగాహణ కల్పించాలన్నారు. గ్రామంలో జరుగుతున్న డ్రైనేజుల పనులను పరిశీలించారు. కొర్రపాడు, రెడ్డిపల్లి సచివాలయంలను ఆకస్మికంగ తణిఖీ చేశారు. సచివాలయం సిబ్బంది సమయ పాలన పాటించాలి బయోమెట్రిక్ తప్పనిసరిగ వేయాలన్నారు. అనంతరం సచివాలయంలోని మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సచివాలయం కు వచ్చిన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ఆన్లైన్లో సర్వీస్ తెలిపిన నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేయాలన్నారు. సంక్షేమ పథకాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసిపి నాయకులు మాజి వైస్ ఎంపిపి రాధమనోహర్‌రెడ్డి సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు స్థలం చూపండి

- ప్రభుత్వ జీఓలు కాగితాలకే పరిమితమా.. సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

స్మశాన వాటికలను కబ్జాదారుల నుంచి కాపడాలని, లేని చోట వెంటనే స్థలాలు చూపాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్డిఓ మధుసూదన్‌ని జెఏసి ఆధ్వర్యంలోకలిసి స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అన్ని గ్రామల్లో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని జీఓ జారీ చేసిందన్నారు. ఇప్పటికైనా ఉన్న స్మశానాలు రక్షించి, లేని స్థలాలు చూపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కావేటి ఉమా మహేశ్వరి, జేఏసి నాయకులు రేఖల కుంట రామాంజినేయులు, చెన్నకేశవ, రామకృష్ణ, నాగమల్లేష్, బుక్కాపురం మనోహర్, కుమార్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SHAIN BANU BURAHANUDDIN (OLD NAME)W/O GAJULA SYED ANWAR BASHA H-NO: 26-4-68, Tyagaraja Nagar, Hindupur changing my name. from SHAIN BANU BURAHANUDDIN (old Name), TO GAJULA SYED SHAHINA BANU (New Name). Hence forth, Iam being called as GAJULA SYED SHAHINA BANU. for all purposes.

## మాయలోడు...మహా మాయగాడు...నమ్మకండి -కాపు




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు , కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**డి.హిరేహాళ్ జనవరి 5 ప్రభాతవార్త**

మాయలోడు మహా మాయగాడు నయవంచకుడు మాయల పకీరు చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోకండని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి పింఛన్ దారులకు పిలుపు నిచ్చారు. గురువారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆరణలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఎంపిపి మల్లాపురం పవిత్ర అధ్యక్షతన ఏర్పాటుచేసిన పింఛన్ వారోత్స వాల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నెలనెలా రూ.5000లు పింఛన్ పంపిణీ చేస్తానని తెదేపాకు ఓటు వేయాలని నీచ చంద్రబాబు మాయచేస్తాడు పింఛన్ దారులు, అన్ని వర్గాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని లేదంటే అందరిని మోసం చేస్తాడని తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దోపిడీ తమ్ముళ్ళు ప్రజలవద్దకు వెళ్ళి వైకాపా అర్హుల పింఛనులు తొలిగించిందని మొసలి కన్నీళ్ళు పెడుతున్నారు నమ్మొద్దు అని పింఛన్ దారులకు సూచించారు.నాడు బాబు పాలనలో 32 లక్షల మందికి మాత్రమే పింఛన్లు పంపిణీ చేసేవారని నేడు తాము 62 లక్షల మందికిపైగా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని నాడు బాబు రూ.1000లు మాత్రమే ఇచ్చేవారని నేడు అవే పింఛన్లు రూ.2750లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ హసీనాబాను, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి గత ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు మాజీమంత్రి అప్పుడు అభివృద్ధి మరిచి ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన చేతకాని తనానికి తమ నాయకుడు రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిపై బురదజల్లడం పనిగా పెట్టుకున్నారని మరోమారు తమ నాయకుడిపై విమర్శలు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు సుబ్రమణ్యప్రసాద్, ఎంఈఓ తిమ్మప్ప, సూపరిండెంట్ బలరాం, వైస్ ఎంపిపి లింగయ్య, సర్పంచులు లక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, రుద్రేష్, మల్లికార్జున, పాఠశాల విద్యా కమిటి ఛైర్మెన్ తొండ వెంటేశులు, వైకాపా నాయకులు జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు రహంతుల్లా, సింగాడి జగదీష్, రాళ్ళ తిమ్మారెడ్డి, ఎస్.హెచ్.ఆర్, సింగాడి మంజునాథ్, గన్నిగౌడు, మైనార్టీ ఖాశీంపీర, అమ్రాన్, నాగయ్య, నల్లబండ్ల వండ్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

### - ఎమ్మెల్యే మాలగుండ్లకు ఘనస్వాగతం కలిపిన గ్రామప్రజలు



అంగన్‌వాడి కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**గోరంట్ల, జనవరి 5 ప్రభాతవార**

ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా మండలంలోని బూదిలి పంచాయతీ కాగానిపల్లి, చిన్నారప్ప, గొల్లపల్లి గ్రామాల్లో గురువారం ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ ప్రతి ఇంటికి వెళుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అప్పటి వరకు అందించిన వివరాలను వివరిస్తూ రాష్ట్రాభివృద్ధి చెందాల న్న ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాల న్న జగనన్నతోనే సాధ్యమన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే అధికారుల తో సత్వర పరిష్కారం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నాడు – నేడు కింద కాగానిపల్లి గ్రామంలో ఐదు సెంట్లలో అంగన్‌వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్‌చార్జ్, గోరంట్ల మార్కెట్‌యార్డ్‌చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచు ఆంజనేయులు, ఎంపిపి ప్రమీలమూర్తి, సెంట్రల్ బా ంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి నాగభూషణంరెడ్డి, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ ఫకృద్దిన్, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, ఎంపిడిఒ రఘునాథగుప్తా, తహశీల్దార్ రంగనాయకులు, సింగిల్‌విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి, రాజేంద్రప్రసాద్, సర్పంచులు సరోజానాగేనాయక్, ప్రభాకర్‌రావు, అశ్వర్థరెడ్డి, నరిసిరెడ్డి, ముసలరెడ్డి, శ్రీరాములు, ఆది, వెంకటరమణ, ఉపసర్పంచు రాజారెడ్డి, శివమణి, వెంకటకృష్ణారెడ్డి, వీరనారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, చిట్టా తులసికుమార్, ఇదయతుల్లా, మాజీ జెడ్‌పిటిసి వెంకటరెడ్డి, శ్రీనివాసులు, నరసింహారెడ్డి (సమర), మిక్సర్ కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలసౌభాగ్యవతి, మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా బాబయ్య స్వామి

## గంధం మహోత్సవం




గంధాన్ని తీసుకెళ్తున్న కాబోయే పీఠాధిపతి, గంధం బాబయ్య స్వామి సమాధికి అంటిస్తున్న దృశ్యం

**పెనుకొండ, జనవరి 5 ప్రభాతవార్త**

ప్రసిద్ధి చెందిన పెనుకొండ శ్రీ బాబయ్య స్వామి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గంధం మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. దర్గా ఫీఠాధిపతి తాజ్ బాబా స్వగృహం వద్దనున్న సందల్ మహాల్ నుంచి కాబోయే పీఠాధిపతి సలావుద్దీన్ బాబా గంధంతలపై ఉంచుకుని పక్కీర్ల విన్యాసాలు డ్రమ్ముల వాయిద్యాలు నడుమ దర్గా వరకు గంధం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామి సమాధి వద్ద గంధాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాధికి గంధాన్ని తాకించి భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు వేలాది మంది తరలి వచ్చారు. పెనుకొండ డిఎస్పీ హుస్సేన్ పీరా, సీఐ కరుణాకర్, ఎస్సై రమేష్‌బాబు ఆధ్వర యంలో పోలీసు బంధోబస్తు నిర్వహించారు.

## అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కర్నూలులో జరిగే మహాధర్నాకు భారీ జనసంద్రంతో బయల్దేరిన టీడీపీ నేత పిజెఆర్




మహాధర్నా కార్యక్రమానికి బయల్దేరుతున్న దృశ్యం

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా, నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లాలో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందంచాలని కర్నూలులోని ధర్నా చౌక్‌లో అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. మహా ధర్నాకు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డ, తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు గురువారం పెద్ద ఎత్తున వాహనాలలో బయల్దేరారు. మొదట జీవానందరెడ్డి తెలుగు దేశం పార్టీ జెండా ఊపి అనంతరం కర్నూలు మహాధర్నాకు బయల్దేరారు. జీవానందరెడ్డి మాట్లాడుతూ.. రైతన్నలకు ఏ కష్టం వచ్చినా నారా చంద్రబాబునాయుడు ఆదుకునే వారు అని, వైసీపీ ప్రభుత్వంలో మాత్రం రైతన్నలను ఆదుకునే నాథుడే లేరని రైతుల పేరు చెప్పుకునే వైఎస్ఆర్‌సిపి యువజనశ్రామిక రైతు పార్టీ అనిచెప్పుకునే అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం మాత్రం రైతుల నడ్డి విరుస్తోందన్నారు. నిజంగా రైతుల మీద ప్రేమ ఉంటే నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం అందించాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల వల్ల నష్టపోయిన రైతులకు 7 ఎకరాలకు 2,800 కోట్లు నష్టపరిహారం అందించి అండగానిలవాలన్నారు. లేని పక్షంలో ఇంకా ధర్నాలు కూడా చేపడుతామని జగన్‌రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు పిజెఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### -ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**కొత్తచెరువు, జనవరి 05, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. మండల కేంద్రమైన కొత్తచెరువులోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 1500 పింఛన్లు, కొత్తచెరువు మండలానికి 254 నూతన పింఛన్లు మంజూరయ్యాయన్నారు. రాష్ట్రంలో ప్రజాశ్రేయస్సు కోసమే ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని, ప్రతి కుటుంబానికి దాదాపు 2 లక్షలకుపైగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సిద్ధారెడ్డి, ఎంపిపి గాయత్రి, సర్పంచ్‌లు రాధ, అలివేలమ్మ, రత్నమ్మ, నరేంద్రరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అంగడి సోమశేఖర్ రెడ్డి తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ప్రపంచ స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### ఉమ్మడి జిల్లాలో సిబిఎస్ఈకి 101 ప్రభుత్వ పాఠశాలలు ఎంపిక శిక్షణ కార్యక్రమంలో ఆర్జేడీ యం.వెంకట క్రిష్ణారెడ్డి



మాట్లాడుతున్న ఆర్జేడీ యం.వెంకట క్రిష్ణారెడ్డి



మాట్లాడుతున్న ఏపిసి కె.తిలక్ విద్యాసాగర్

**అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ప్రపంచ స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని విద్యాశాఖ ఆర్జేడీ, అనంతపురం డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం నగర శివారు రాప్తాడు మోడల్ స్కూల్లో సిబిఎస్ఈకి ఎంపికైన అనంతపురం జిల్లాలోని 51 స్కూల్స్ హెచ్ఎంలు-ప్రిన్సిపాల్స్‌తో పాటు ఒక టీచర్‌కి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జేడీ-అనంతపురం డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి, సమగ్రశిక్ష ఏపిసి కె.తిలక్ విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. మొదట ఆర్జేడీ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువుకోవడానికి కావాల్సిన వాటినికి జగనన్న విద్యాకానుక పేరుతో యూనిఫాం, పుస్తకాలు, షూలు, బ్యాగ్స్, బెల్ట్, టైయి అందిస్తుందని, అదే విధంగా విద్యార్థులు శారీరకంగా ఎదగడానికి జగనన్న గోరుముద్ద పేరుతో మంచి పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు. అలాగే టీచర్లకు కూడా వివిధ రకాల శిక్షణలు ఇస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి విద్యార్థి గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదగాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 1000 స్కూల్స్, అనంతపురం జిల్లాలో 51, శ్రీ సత్యసాయి జిల్లాలో 49 స్కూల్స్ సిబిఎస్ఈకి ఎంపిక చేయడం జరిగిందన్నారు. వచ్చే 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఎంపికైన స్కూల్స్‌లో సిబిఎస్ఈ అమలు అవుతుందన్నారు. సిబిఎస్ఈ అమలు అయ్యే స్కూల్స్‌లో అడ్మినిస్ట్రేషన్ వేరుగా ఉంటుందన్నారు. అందువలన సిబిఎస్ఈ అమలు అయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన పనులపై హెచ్ఎంలు-ప్రిన్సిపాల్స్‌తో పాటు ఒక టీచర్‌కి ప్రభుత్వం రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ ఇవ్వడానికి రాష్ట్రం నుంచి ఇద్దరు, జిల్లా నుంచి నలుగు మొత్తం ఆరు మంది ఆర్పీలు ఇచ్చే శిక్షణను శ్రద్ధగా విని నోట్‌బుక్‌లో వ్రాసుకోని తర్వాత టీచర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని, ఒక వేళ నిర్లక్ష్యం చేస్తే అందుకు హెచ్ఎం-ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలన్నారు. రెండు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోని ప్రతి విద్యార్థి గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదగడానికి కృషి చేయాలన్నారు. ఏపిసి మాట్లాడుతూ... సిబిఎస్ఈకి ప్రభుత్వ పాఠశాలలు ఎంపిక కావడం విద్యార్థులు చేసుకున్న అదృష్టమన్నారు. రెండు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం అడ్మిషన్లు, పరీక్షలు ఎలా నిర్వహించాలి, చదువు ఎలా చెప్పాలి, తదితర అంశాలపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్పీలు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డీవైఈవో పద్మప్రియ, గుత్తి డీవైఈవో శంకర ప్రసాద్, డిసిఈబి సెక్రెటరీ లోకేశ్వరరెడ్డి, ఏఎంవో హరిక్రిష్ణ, అసిస్టెంట్ ఏఎంవో మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓటర్ల జాబితా వివరాలు

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. పురుష, స్త్రీ ఓటర్లు జాబితా ఇలా ఉన్నాయి.. రాయదుర్గం(148) పురుషులు 127279, స్త్రీలు 127356, థర్డ్ జెండర్ 26 మొత్తం 254661, ఉరవకొండ (149) పురుషులు 107342, స్త్రీలు 108113, థర్డ్ జెండర్ 26 మొత్తం 215481, గుంతకల్లు (150) పురుషులు 128980, స్త్రీలు 131299 థర్డ్ జెండర్ 74 మొత్తం 260353, తాడిపత్రి (151) పురుషులు 119864, స్త్రీలు 119329, థర్డ్ జెండర్ 23 మొత్తం 239216, శింగనమల (152) పురుషులు 120060, స్త్రీలు 119275, థర్డ్ జెండర్ 14 మొత్తం 239349, అనంతపుంర అర్బన్ (153) పురుషులు 129617, స్త్రీలు 132795, థర్డ్ జెండర్ 44, మొత్తం 262456, కళ్యాణదుర్గం(154) పురుషులు 111589, స్త్రీలు 110641, థర్డ్ జెండర్ 4 మొత్తం 222234, రాప్తాడు (155) పురుషులు 123110, స్త్రీలు 122290, థర్డ్ జెండర్ 13 మొత్తం 245413 కాగా అనంతపురం జిల్లాలో మొత్తం పురుషులు 967841, స్త్రీలు 971098, థర్డ్ జెండర్ 224, మొత్తం 19,39,163గా ఉన్నారు. సర్వీస్ ఓటరు వివరాలను పరిశీలిస్తే.. రాయదుర్గం (148) పురుషులు 58, స్త్రీలు 2, మొత్తం 60, ఉరవకొండ (149) పురుషులు 232, స్త్రీలు 3 మొత్తం 235, గుంతకల్లు (150) పురుషులు 410, స్త్రీలు 7, మొత్తం 417, తాడిపత్రి (151) పురుషులు 221, స్త్రీలు 5 మొత్తం 226, శింగనమల (152) పురుషులు 443, స్త్రీలు 6 మొత్తం 449, అనంతపురం అర్బన్ (153) పురుషులు 190, స్త్రీలు 7, మొత్తం 197, కళ్యాణదుర్గం(154) పురుషులు 114, స్త్రీలు 4, మొత్తం 118, రాప్తాడు (155) పురుషులు 406, స్త్రీలు 6 మొత్తం 412 కాగా పురుష/లు మొత్తం 2074, స్త్రీలు 40 మొత్తం 2114గా ఉన్నారు.

## బాబయ్యస్వామి భక్తులకు అన్నదానం

### - ఎస్ఆర్ఆర్‌ట్రస్టు ఆధ్వర్యంలో హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద - ఆర్టీసి బస్టాండ్ వద్ద తెలుగు తమ్ముళ్లు




భక్తులకు భోజనం వడ్డిస్తున్న సవిత ,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బికె.పార్థసారధి, కందికుంట వెంకట ప్రసాద్

**పెనుకొండ, జనవరి 5 ప్రభాతవార్త**

ప్రసిద్ధ బాబయ్య స్వామి 750 ఉరుసు సందర్భంగా పట్టణంలో ఎస్ఆర్ఆర్‌చారిటబుల్ ట్రస్ట్, తెలుగు యువత ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తునచేపట్టారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వ హకకార్యదర్శిసవిత 10 ఏళ్లుగా ఉరుసు మహోత్సవానికి వచ్చే వేలాది మంది భక్తులకు భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. ఇదే క్రమంలో గురువారం స్థానిక హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద పెద్ద ఎత్తున భఖ్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వరరా వు, మాధవ నాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, త్రివేంద్రనాయుడు, అరుణ్‌కుమార్‌రెడ్డి, కిష్టప్ప, బాబుల్‌రెడ్డి, బాలాజీ నాయక్, వాసుదేవరెడ్డి, మణికంఠ శెట్టిపల్లి మంజు, వీరచిన్న, ఫయాజ్, షాలు, వెంకటేష ; నిసార్, సనాఉల్లా, నిసార్, మునిమడుగు అంజి, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం దర్గా సందర్శన కోసం వచ్చిన చెన్నై వాసులు సవితను ఘనంగా సన్మానించారు.

**తెలుగు యువత ఆధ్వర్యంలో..** పట్టణానికి చెందిన తెలుగు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలోస్థానిక ఆర్టిసి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రామనికి శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ యాదవ సంఘం అధ్యక్షులు కేశవయ్య, పార్లమెంట్ కార్దయర్శి మునిమడుగు వెంకటరాముడు, బుల్లెట్ అశ్వర్థప్ప, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి హుజురుల్లాఖాన్, కన్వీనర్ సిద్దయ్య, ఎన్‌బికె, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందిస్తాం..

### జిజిహెచ్ సూపరింటెండెంట్ రఘునందన్



మాట్లాడుతున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ రఘునందన్

**అనంతపురం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త**

జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తాము, తమ సిబ్బందికృషిచేస్తున్నామని జిజిహెచ్ సూపరింటెండెంట్ రఘునందన్ తెలిపారు. అలాగే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సేవాభావంతో కూడిన నిరంతర ఆరోగ్య సేవలు అందించ డానికి తన సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు ఔట్‌పేషంట్ విభాగంలో జనరల్ ఆసుపత్రిలో తీవ్రమైన రద్దీ ఉంటుం దని అందుకు అనుగుణంగా తాము సేవలు అందించడానికి పని చేస్తు న్నామని రోగులు కూడా తమ సిబ్బందితో సహకరించి వైద్య సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా తాము తమఆసుపత్రుల్లో పేద రోగు లకు వైద్యం విషయంలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా సేవలను కొనసాగిస్తున్నామని చెప్పారు. చిన్న పిల్లల వార్డులో గైనకాలజి విభాగం లో మరింత శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు.ఆసుపత్రి శుభ్రత విషయం లో రాజీ పడకుండా శుభ్రతను ఒక మహా యజ్ఞంలా కొనసాగిస్తున్నామ ని ఆసుపత్రి నిర్వహణలో తాము మరింత బాధ్యతగా వ్యవహరిస్తున్నా మని, సిబ్బందికూడా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ కాలేజీ వద్దగల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు కార్డియాలజి షుగర్ థైరాయిడ్ వ్యాధులు న్యూరో సర్జన్ విభాగం జిల్లాలోని రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో జిల్లాలో ప్రభుత్వ రంగంలోని ఆసుపత్రుల్లో వైద్యం అందుతుండటంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తమ దృష్టికి కొంత మంది సేవా తత్పరులు తెస్తున్నారని ఇది తమకు వృత్తిరీత్యా సంత1ప్తి కలుగుతోందని వైద్య వృత్తిలో తాము సేవాభావంతో పనిచేయడానికి తమకు ఇటువంటి స్ఫూర్తి దాయకమైన సలహాలు తాము ఉత్సాహంగా పనిచేయడానికి దోహదపడుతుందని జిల్లాలోని ప్రజా ప్రతినిధులు మేధావులు ఎప్పటికప్పుడు తమకు తగిన సూచనలు చేస్తే సదా తాము వాటిని అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## కొత్త పింఛన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

**బొమ్మనహాళ్, జనవరి 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద గురువారం కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎంపిడిఓ శకీలా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు 62 లక్షల మందికి వృద్ధాప్యం, వితంతు, అంగవైకల్యం పింఛన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైఎస్ఆర్ సిపి అధికారంలోకి వచ్చిన్పటి నుంచి మంచి వర్షాలు, వచ్చి ప్రజలకు పశువులకు తాగునీటి కొరత లేకుంగా రాష్ట్రం సశ్యశ్యామలంగా ఉంటే ఓర్వలేక పోతున్న ప్రతిపక్షాలకు ప్రజలు గుణాతం చెప్పాలని వారు హితవు పలికారు. అనంతరం బొల్లన గుడ్డం గ్రామానికిచెందిన బోయచిన్నమారెన్నకి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి 80వేలు చెక్కును ప్రభుత్వ విప్ అందజేశారు. ఈకార్యక్రమంలో డిటిసుజాత, ఈఓపిఆర్ డి విజయమ్మ, సీనియర్ సహాయకులు కె.వెంకటేషులు, ఎంపిపి యు.పద్మ, వైస్ ఎంపిపిలు కందేపల్లి రమేష్, నాగరత్న మ్మ, కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ వన్నల్లి రామాంజినే యులు, ఎంపిటిసి మెంబర్లు చిత్తన్న, తిమ్మప్ప, సర్పం చులు పరమేశ్వర, యోగేశ్వర్ రెడ్డి, క్రిష్ణ, అరేసముద్రం తిప్పేస్వామి, సిద్దరాంపురం ఆంజినేయులు, గాదిలింగ, ముత్తన్న,మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బొమ్మనహాళ్ నాయుడు, ఫోటోస్టూడియో బసవరాజు,దేవగిరి ఆనంద్, దర్గాహొన్నూరు రామకృష్ణ, ఆనంద్‌రెడ్డి, జయరామిరెడ్డి, మనోహర్ శెట్టి, డాక్టర్ బసప్ప, హీరన్నగౌడ్, బొంబాయి సర్మాస్, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి, అనంతరాజు, కోటేశ్వర్‌రెడ్డి, బొల్లనగుడ్డం వంశీగౌడ్, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, వైకాపా కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

## ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదికను బలోపేతం చేయండి

### - పేద ప్రజల పక్షాన పోరాటం ఉధృతం చేయండి
### - సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ




మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో**

గత నెల 27న విజయవాడ అఖిల పక్ష సమావేశంలో ఏర్పాటైన ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదికను మరింత బలోపేతంచేయడానికి సిపిఐ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో గురువారం ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో 2023 పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ, వైసీపీ ప్రభుత్వం తొలగించిన పింఛన్లు, టిడ్కో ఇళ్లు, జగనన్న ఇళ్లనిర్మాణాలు, రైతాంగ సమస్యలు, ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో 80 శాంతి పూర్తయిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు స్వాధీన పరిచే విధంగారాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆ పార్టీశ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, రాజారెడ్డి, గోవిందు, రామకృష్ణ, రంగయ్య, లింగమయ్య, కేశవరెడ్డి, నారాయణస్వామి, రమణ, పద్మావతి, మల్లికార్జున, నాగార్జున, రాజేష్‌గౌడ్, చిరంజీవి, నగర సహాయ కార్యదర్శి అల్లిపిరా తదితరులు పాల్గొన్నారు.